


నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

సోమవారం 03 నవంబర్ 2025 - పేజీలు 8


## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు..

# ఏపీలో విద్యా వ్యవస్థకు కొత్త ఉత్సాహం

సాధారణంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించటం మనం చూస్తూ ఉంటాం. కానీ ఏపీ ప్రభుత్వం కొత్తగా ఉపాధ్యాయులకు క్రీడ పోటీలు నిర్వహించనుంది. విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు మరో అడుగు వేసింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఒత్తిడి నిర్వహణ మరియు బృంద స్ఫూర్తిని గురువుల్లో నింపాలనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ తొలిసారిగా శ్రీకారం చుట్టింది.



**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 62,734 పాఠశాలల్లో 2.46 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ విశాల వ్యవస్థలో ఈ పోటీలు ఒక విప్లవాత్మక చర్యగా మారనుందని విద్యా నిపుణులు అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లాలో 2,018 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 7,969 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీళ్ళు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది.

### ఇప్పటికే విధానాలను విడుదల

పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే విధానాలను విడుదల చేసి, పోటీల నిర్వహణకు సిద్ధమైంది. ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలకు జట్టులో ఒక మండల విద్యా అధికారి (ఎంఈఓ) లేదా ప్రధానోపాధ్యాయుడు, ముగ్గురు భాషా పండితులు, నలుగురు భాషేతర స్కూల్ అసిస్టెంట్లు, ఒకరు శారీరక శిక్షణాధ్యాపకుడు (పీఈటీ), ఏడుగురు ఎస్‌జీటీలతో మొత్తం 16 మంది ఉంటారు. అలాగే ఉపాధ్యాయినుల త్రోబాల్ పోటీలకు ఎంఈఓ లేదా ప్రధానోపాధ్యాయిని ఒకరు, భాషా స్కూల్ అసిస్టెంట్లు ఇద్దరు, భాషేతర స్కూల్ అసిస్టెంట్లు ముగ్గురు, పీఈటీ ఒకరు, ఎస్‌జీటీలు ఐదుగురుతో 12 మంది జట్టు ఏర్పాటు. పోటీల నిర్వహణ బాధ్యతలు స్థాయి వారీగా నిర్ణయించనున్నారు. మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారులు, డివిజన్ స్థాయిలో డివిజన్ కో-ఆర్డినేటర్, డిప్యూటీ డీఈఓలు, జిల్లా స్థాయిలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి, రాష్ట్ర స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏడీ, జేడీ (కోఆర్డినేషన్) ఆధ్వర్యంలో జరగనున్నాయి.

### నవంబర్ 15 నుంచి ప్రారంభం

మండల స్థాయి పోటీలు నవంబర్ 15, 16 తేదీల్లో, డివిజన్



## గౌడ సంఘాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి మనోహర్

2 లో

# రాత్రివేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగితే చర్యలు



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** రాత్రి సమయాల్లో సమయానికి మించి అనవసరంగా రోడ్లపై తిరిగితే వారిపై శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. శనివారం ఒక్కరోజే మొత్తం 513 మంది వ్యక్తులపై 477 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి గుంటూరు జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యపానం, రాత్రి వేళల్లో అనవసర సంచారం కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, రోడ్లపై అనవసరంగా తిరుగుతూ ప్రజా రక్షణకు, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను పోలీస్ వారు అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. రాత్రి వేళల్లో అవసరం ఉంటేనే బయటకు రావాలని, అదే విధంగా మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నవారు గానీ, ప్రజా శాంతికి భంగం కలిగించే వారు గానీ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

# రైల్వే సేవలను మెరుగుపరచటానికి కృషి చేస్తా

## రైల్వే బోర్డు మెంబర్ కొంకా రాధ



**పిడుగురాళ్ళ,మేజర్ న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ ను జెడ్ ఆర్ సి యు మెంబర్ కొంకా రాధ ఆదివారం కూటమి నాయకులతో కలిసి సందర్శించారు. ముందుగా రైల్వే స్టేషన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృపాకర్ తో పల్నాడు ప్రాంత స్టేషన్లో ఉన్నటువంటి ఇబ్బందులను అడిగి తెలుసుకుని రైల్వేస్టేషన్ మొత్తం కలియతిరిగి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో ఉన్న క్యాంటీన్ యమ్ ఆర్ పి ధరల విక్రయం , ధరల పట్టిక ప్రదర్శనలను, టాయిలెట్లు శుభ్రత, ఉచిత త్రాగునీరు , లిఫ్ట్ ఇబ్బందులను , రెండవ ప్లాట్ ఫారం నందు మరుగుదొడ్ల ఏర్పటు , మాచర్ల ప్యాసెంజర్ రైల్ బోగీల చాలక పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు.వందే భారత్ ట్రైన్ స్టాప్ కొరకు వస్తున్న ప్రాధాన్యతలను ,తెలుసుకొని , తన దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలను రైల్వే స్టేషన్ ట్రాఫిక్ దృష్టికి తీసుకువచ్చారు. రైల్వే ట్రాపిక్ ఇన్స్పెక్టర్ కృపాకర్ మాట్లాడుతూ.. ప్రయాణికులు తెలిపిన సమస్యలను వ్రాతపూర్వకంగా ఇచ్చిన యెడల డిపార్ట్మెంట్ కు పంపి అమలు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ సమస్యలు,స్టాల్స్ లో అధిక ధరలకు విక్రయాలు

మిగతా 2 లో..





# శ్రీవారి ఆలయంలో వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

**- మాడ వీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి దర్శనం**



**తిరుమల, మేజర్ న్యూస్:** కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో ఆదివారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ ఝామున 4.30 నుండి 5.45 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ ఏడాదికోసారి కైశిక ద్వాదశి ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు తెలియజేశారు.

**ప్రాశస్త్యం..**

పురాణాల ప్రకారం శ్రీ వైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ పెరుమాళ్ కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.

**నంబదువాన్ కథ...**

కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తాను శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్థానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్‌స్వామి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

మొదటి పేజీ తరువాయి

**తెనాలి, మేజర్ న్యూస్ :** గౌడ సంఘీయుల కార్తీక వనసమారాధన స్థానిక వైకుంఠపురం దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. తుళ్లూరు శ్రీనివాసరావు, చెన్ను శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గీత కార్మికులకు, గౌడ సంఘీయులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రామంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు ఏపీలో విద్యా వ్యవస్థకు కొత్త ఉత్సాహం

మొదటి పేజీ తరువాయి

స్థాయి 22, 23 తేదీల్లో, జిల్లా స్థాయి 28, 29, 30 తేదీల్లో, రాష్ట్ర స్థాయి డిసెంబర్ 13, 14, 15 తేదీల్లో జరగనున్నాయి. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తుందని, ఉపాధ్యాయుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పల్నాడు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఇది ప్రత్యేక అవకాశంగా మారనుంది. 2025లో 16,347 కొత్త ఉపాధ్యాయుల నియామకాలతో రాష్ట్ర విద్యా శక్తి మరింత బలపడిన నేపథ్యంలో, ఈ పోటీలు బృంద ఐక్యతను పెంచుతూ, విద్యా క్షేత్రాన్ని మరింత డైనమిక్‌గా మార్చుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ మార్పు, విద్యార్థులతో పాటు గురువులకు కూడా ఆటల స్ఫూర్తిని పెంచే ప్రయత్నం. ప్రభుత్వం ఈ విధానాన్ని విజయవంతం చేస్తే, ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా మారనుంది.

## రైల్వే సేవలను మెరుగుపరచటానికి కృషి చేస్తా...

మొదటి పేజీ తరువాయి

జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఉపయోగపడే లిఫ్ట్ కు ఏ విధమైన సమస్య తలెత్తకుండా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు తెలియజేసి సమస్య రాకుండా చూస్తామన్నారు. ప్రయాణికులకు చక్కనివాతావరణాన్ని అందజేయాలని కోరారు. రాబోయే రోజుల్లో రైల్వే సేవలను మరింత మెరుగుపరచడానికి తన వంతు కృషి బాధ్యతతో చేస్తానని హామీ ఇచ్చారు. సౌత్ సెంట్రల్ రైల్వే అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తగుసూచనలు అభిప్రాయాలను ప్రయాణికులు ఎల్లవేళలా అధికారుల దృష్టికి తీసుకు వచ్చినఎడల పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిడుగురాళ్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తురక వీరస్వామి, పల్నాడు జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను, పిడుగురాళ్ల పట్టణ జనసేన పార్టీ కన్వీనర్ కామిశెట్టి రమేష్ , పట్టణ టీడీపీ బిసి సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మేకల సాంబశివరావు, పల్నాడు జిల్లా బీజేపీ కో కన్వీనర్ వడ్లమూడి వెంకయ్య చౌదరి,గోళ్ళ కిరణ్ కుమార్, గురజాల నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు శేగు రమేష్ , మండల జనసేన ప్రధాన కార్యదర్శి చీదెళ్ల రాము, ఆర్యవైశ్య నాయకులు శేగు సురేష్, రవి పాల్గొన్నారు.

## స్వల్ప విషయమై బైక్ ధ్వంసం

**తెనాలి, మెజరీన్యూస్:** స్వల్ప విషయమై బైక్ ధ్వంసం చేయడమే కాకుండ బైక్ యజమానిపై దౌర్జన్యం చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ ఐతానగర్‌కు చెందిన బోడపాటి భాగ్యరాజు బైక్‌ను రాత్రి వేళల్లో ఇంటి సమీపంలో ఉంచుతారు. ప్రతి రోజు అతని బైక్‌లో పెట్రోల్ తగ్గుతుండడంతో అదే ప్రాంతంలో నివసించే యువకుడు రాహుల్‌ను ఈ విషయమై ప్రశ్నించాడు. రాహుల్ ఈ విషయాన్ని అతని స్నేహితుడు అక్షయ్‌కు చెప్పగా అతను బైక్‌ను ధ్వంసం చేశాడు. ఇదేంటిన ప్రశ్నించిన భాగ్యరాజు పై దౌర్జన్యం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు ఆదివారం రాత్రి కేసు నమోదు చేశారు.

## ఆసుపత్రుల నుంచి క్షతగాత్రుల డిశ్చార్జి

**గ్రుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్:** శీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స అనంతరం కోలుకున్న వారిని ఇళ్లకు పంపుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. క్షతగాత్రులకు అందిస్తున్న వైద్యంపై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్షించారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కొత్తపేట సిఐ ఎం వీరయ్య తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉమెన్స్ కళాశాల ప్రాంతంలో 28-10-2025 అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని గుర్తించిన స్థానికులు 108 కు సమాచారం అందించినట్లు పోలీసులు చెప్పారు. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి పొందినట్లు తెలిపారు. వ్యక్తి వివరాల కోసం స్థానికంగా విచారించినా ఎటువంటి సమాచారం లభించలేదన్నారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 55 ఏళ్లు ఉండవచ్చునన్నారు. మృత దేహం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉందన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కొత్తపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తపేట ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి 08632221815, ఎస్ హెచ్ ఓ 9849272293,8688831320 నెంబర్ కు వివరాలు తెలియచేయాలని కోరారు.

# ప్రకృతిని కాపాడితే భవిష్యత్తు సురక్షితం




**డాక్టర్ ఎస్. కృష్ణంరాజు వ్యవసాయ శాస్త్రవేత్త, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రకృతిని కాపాడుకొని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ ఎస్. కృష్ణంరాజు వ్యవసాయ శాస్త్రవేత్త, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, విభాగ అధిపతి తెలియజేశారు. మానవత సంస్థ ఆధ్వర్యంలో ఏ.సీ కళాశాలలో నవంబర్ రెండవ తారీకు న ఎన్ఎంఎంఎస్ శిక్షణకు హాజరవుతున్న విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై చైతన్య సదస్సు ఘనంగా జరిగినది. ప్రధాన అతిథి డాక్టర్ ఎస్. కృష్ణంరాజు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసం అందించారు. డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ భూమి మనకు లభించిన వరం అని దాన్ని కాపాడకపోతే మన భవిష్యత్ సంతతికి జీవనాధారం ఉండదని హితువు పలికారు. ప్రతి పౌరుడు ప్రకృతికి మిత్రుడుగా మారాలి, నీటి వనరుల వినియోగం జాగ్రత్తగా చేయాలి. పర్యావరణ పరిరక్షణ పట్ల యువతలో చైతన్యం పెంపొందించడమే మా లక్ష్యం అని, మానవత సంస్థ సమాజంలో మానవతా విలువలను, సేవా తత్పరతను, పర్యావరణ పట్ల ప్రేమను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని సెక్రెటరీ కే. సతీష్ తెలిపారు. ముఖ్య అతిధిని మానవత కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత్ చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ కోటా శ్రీనివాసరావు, డైరెక్టర్ వుప్పాల సాంబశివరావు, జి .ఆనంద్, చావా శివాజీ, కే. పావని, రిసోర్స్ పర్సన్స్ గేరా ప్రకాష్, బేతపూడి మంగారావు, రెహమాన్, ఆదినారాయణ, జగదీష్, అరుణాచలం, ఎం. రాధాకృష్ణ పాల్గొన్నారు.

# 4న పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ రాక

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర శాసనసభా పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఈ నెల నాలుగవ తేదీన గుంటూరు జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగవ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కమిటీ చేరుకుంటుందని చెప్పారు. 11 గంటల నుండి రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ , రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలను సమీక్షిస్తుందన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్, ఏపీ ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలను సమీక్షిస్తుందని తెలిపారు. అనంతరం బయలుదేరి రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారని చెప్పారు.



# మతం పేరుతో దేశాన్ని మూగబరుస్తున్న బీజేపీ విధానాలను ఖండించండి

**కేంద్ర కమిటీ సభ్యుడు, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కొల్లిపర వెంకటేశ్వరరావు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పెంచి పోషిస్తున్న కార్పొరేట్ దోపిడీ మరియు మత మూఢత్వపు ఫాసిస్టు కుమ్మక్కును తీవ్రంగా ఖండిస్తూ డిసెంబర్ 6న ఫాసిస్టు వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కేంద్ర కమిటీ సభ్యుడు, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కొల్లిపర వెంకటేశ్వరరావు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సయ్యద్ కమల్ అథర్ అధ్యక్షుడిగా , ఆర్ మానసయ్య జాతీయ కన్వీనర్ గా 26-10-2025 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో షోయబ్ హాల్లో జరిగిన వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణకు ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఈ సభకు పెద్ద ఎత్తున డెలిగేట్స్ హాజరవుతున్నారని వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ /ఫాసిస్టు/ కార్పొరేట్ /మనువాద పాలనకు వ్యతిరేకంగా ఈ సదస్సులో ప్రధానంగా చర్చించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో దాని రాజకీయ గురువు అయిన ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా దేశ సంపద ఆశ్రిత పెట్టుబడి దారుల పరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నెహ్రూ ఆర్థిక విధానాలను త్రోసి వేసి సంక్షేమ రాజ్యం చాటున ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం వైపు ఎర్రి వేగంతో భారతదేశం పరుగులు తీస్తున్నది. నెహ్రూ తరహా సామ్యవాద ఆర్థిక విధానాల ఫలితంగా భారీ పరిశ్రమలు అయినటువంటి వాటిని ప్రభుత్వ రంగంలో స్థాపించారన్నారు. నేడు వాటినన్నటినీ ప్రైవేటు పరం చేస్తున్నారు. విమానాశ్రమాలు, రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, ఉక్కు పరిశ్రమలు, లాభాల నడుస్తున్న ఎల్ఐసి, బ్యాంకులు ప్రైవేటీకరణ, ఒకటేమిటి అన్ని రంగాలను ఆశ్రిత పెట్టుబడిదారులైన అంబానీ ఆదానీలకు అప్పజెప్పటానికి పూనుకున్నది. అమెరికా ఆధీనంలోని ప్రపంచ బ్యాంకు,ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో ఆదేశాలకు అనుగుణంగా అమెరికా సామ్రాజ్యవాదులకు జూనియర్ భాగస్వామిగా నడుస్తున్నదని ఆయన ఆరోపించారు. 25 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడిదారులు బ్యాంకులకు ఎగవేస్తే ప్రభుత్వమే పెద్ద రక్షణగా ఉన్నదని విమర్శించారు. విశాఖపట్నంలో గూగుల్ కేంద్రానికి చంద్రబాబు నాయకత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును ధారా దత్తం చేస్తున్నది. ఇంతవరకు ఇంత పెద్ద ఎత్తున ఏ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఏ కంపెనీకి ఇవ్వలేదని వెల్లడించారు. సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య, మతనిరపేక్ష శక్తులను ఈ కాషాయ కార్పొరేట్%-%సామాజిక, మతవాద నియంతృత్వానికి, ఫాసిజానికి వ్యతిరేక పోరాటానికి పిలుపిస్తోన్నది. ప్రజల సంపద ప్రజలకే ఆదానీ, అంబానీలకాదని స్పష్టం చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలు ఉపేక్షించేది లేదు

## త్రీ టౌన్ సీఐ సాంబశివరావు

**తెనాలి, మేజర్ న్యూస్ :** రేషన్ బియ్యం అక్రమ రవాణా ఉపేక్షించేది లేదని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ గతంలో పట్టుబడ్డ వారికి ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకపై రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వారిపై షీట్ తీరుస్తామని స్పష్టం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. త్రీ టౌన్ పరిధిలోని లాడ్జ్ లను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు హెచ్చరికలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐలు కరీముల్లా, ప్రకాషరావు, సిబ్బంది ఉన్నారు.



# దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదం పరిష్కారం




**తెనాలి, మేజర్ న్యూస్ :** జాతీయ అవార్డు గ్రహీత వేజేళ్ల ఉమామహేశ్వర్ అధ్యక్షతన వాకర్స్ క్లబ్ తెనాలి -2 సమావేశం ఆదివారం చెంచుపేటలో నిర్వహించారు. సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారం, నిద్ర, వ్యాయామం అవసరమన్నారు. మితాహారం, సీజనల్ ఆహారం, ధ్యానం, యోగా వంటి అంశాలు ఆరోగ్య సంరక్షణలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదం సహజ పరిష్కారం చూపుతుందని ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జె. మహిత గారు మాట్లాడుతూ శరీరం, మనసు, ఆత్మకు సమతౌల్యం అవసరమన్నారు. జీవనశైలిలో మార్పులు ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందించుకోవాలని, వృద్ధాప్యంలో వచ్చుసమస్యలపై అవగాహన కల్పించారు. ఆయుర్వేద వైద్యంలో దుష్ప్రభావాలు తక్కువ అన్నారు. కశ్యప్ ఆయుర్వేద వైద్యశాల నిర్వాహకురాలు సాకృత , నన్నపనేని దివ్య ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆనందరావు, భుజంగరావు, మురహరిరావు, సత్యనారాయణ రాజు, పూర్ణచంద్రరావు, రావి సుబ్బారావు, తుమ్మల సత్యనారాయణ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి యువశక్తి ఆధ్వర్యంలో సమాజ హితులకు సన్మానం

**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** వాసవి యువశక్తి ఆధ్వర్యంలో సమాజ హితులకు సన్మానం, ప్రశంస, గోసేవ కార్యక్రమాలు నిర్వహించడం అతనిని ఏమని వాసవి యువశక్తి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆవులు సత్రంలో జరిగిన కార్యక్రమంలో నారాయణ నగర సంకీర్తన సభ్యులను, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ లో పదవి పొందిన దివ్వెల శ్రీనివాసరావుని, అన్నం మురళి సత్కరించడం జరిగింది. కార్యక్రమం ఇండియా తరపున బెహరన్ దేశం లో జరిగిన ఏషియన్ జూనియర్ గేమ్స్ లో పసిడి పథకం సాధించిన ఆంధ్ర కబడ్డీ కెప్టెన్ , ఇండియా వైస్ కెప్టెన్ హరీష్ ను ఘనంగా సన్మానించారు. పదివేల రూపాయల నగదు అందించడం జరిగింది. వాసవి యువశక్తి సభ్యులు కొత్త రామకృష్ణ సభాధ్యక్షుడి గా వ్యవహరించారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఇండియా తరుపున ఇంటర్నేషనల్ గేమ్స్ ఆడిన హరీష్ కి సన్మానించడం ఎంతో గొప్ప అదృష్టం అని ఇండియాకి గోల్డ్ మెడల్ తీసుకొని వచ్చి మన ఇండియా ఏ స్పోర్ట్స్ లోను తక్కువ కాదని తెలియజేశారు. వాసవి యువశక్తి సభ్యులు జవ్వాజి సుబ్బారావు, వాసవి యువశక్తి సభ్యులు కొల్లిపర నరసింహారావు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను ప్రణాళిక చేసామని వాటిని టీం సభ్యుల సహకారంతో నిర్వహిస్తామని తెలియజేశారు. సన్మాన గ్రహీత లాయర్ దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో వాసవి యువశక్తి సభ్యులు కుకుట్ల రాధాకృష్ణ , కాకరపర్తి సుబ్రమణ్యం, లఘువరపు రమేష్, భవిరిశెట్టి శివ రంజిత్ కుమార్, అనిల్ , గ్రంధి మోహన్ , పుల్లారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనా నమోదు జాప్యం ఆంతర్యం ఏమిటి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నమోదు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం తెనాలి మండల పరిధిలోని నేలపాడు కంచర్లపాలెం పంటపొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. పాలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 16 ఎకరాలు సాగు చేస్తున్నాము అందులో సొంతం ఐదు ఎకరాలు ఉందని మొత్తం పొలంలో ఐదు ఎకరాలు పైగా పైరు నేల వాలిందన్నారు. సంకరి చింతయ్య కాకి చంటి మాట్లాడుతూ తొమ్మిది ఎకరాలు శాంతం పడిపోయింది అని దాన్లో అరకు మాత్రమే సొంతమని మిగతాది కౌలు పొలం రూ. 28 ముందుగానే చెల్లించామని తెలిపారు. నన్నపనేని సాంబశివరావు సొంతం ఆరెకరాలని రెండు ఎకరాలు కౌలు భూమిని రూ. 28 తీసుకున్నట్లు తెలిపారు. వారం రోజులు వారం రోజులు గడిచినా గాని ఇంతవరకు పంట నష్టం నమోదు చేయలేదని ఆవేదన చెందారు మేకల జయరావు 20 ఎకరాల కౌలు పొలంలో 15 ఎకరాలు పడిపోయిందని రూ. 25 వేలు పెట్టి కౌలుకు తీసుకున్నట్లు తెలిపారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి నష్టపోయిన వాస్తవ సాగుదారులు గుర్తించి ఎకరం వారికి రూ. 25 వేల రూపాయలు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మధుమేహం నిరోధం మన చేతుల్లోనే

**ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి. కాశ్యప జన్నాభట్ల**




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సమాజంలో నేడు వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహం నిరోధం చాలావరకు మన చేతుల్లోనే, చేతల్లోనే ఉందని ఎండో[క్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి. కాశ్యప జన్నాభట్ల అన్నారు. ఆదివారం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్.హెచ్. ఓ. సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ దయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ,మధుమేహ నిరోధక మాసం సందర్భంగా "మధుమేహం -కారణాలు- నిర్ధారణ పరీక్షలు -చికిత్స- నిరోధక మార్గాలు "అనే అంశంపై శాస్త్రీయ అవగాహన సభ నిర్వహించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ కాశ్యప జన్నాభట్ల ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహంకు జీన్స్ (జన్యుల)కు సంబంధం ఉందన్నారు. ఒకప్పుడు శరీరంకు తగినంత ఆహారం దొరకనప్పుడు ,తర్వాత ఆహారం ,ఆహారపు అలవాట్లు, శారీరకవ్యాయామం లేకపోవడం తదితర కారణాలవల్ల జన్యులలో అసాధారణ మార్పులు చోటు చేసుకుంటున్నా యన్నారు. మధుమేహం గల వారిలో చాలా కాలం పాటు ఎలాంటి లక్షణాలు బయటపడమని, బయటపడిన తర్వాత కూడా చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారిలో ఇప్పటికే ప్రతి 100 మందిలో 14 మంది ప్రీ దయాబెటిక్ దశలో ఉన్నారన్నారు. వీరంతా తగిన నిరోధక చర్యలు చేపట్టకపోతే మధు మేహనికి గుర్తై ఆర్థిక నష్టాలకు గురికాక తప్పదన్నారు. 30 సంవత్సరములు దాటిన వారు ప్రతి సంవత్సరం ఒకసారి మధుమేహ పరీక్షలు చేయించుకోవాలన్నారు. .సభాధ్యక్షులు డాక్టర్ టీ సేవకుమార్ మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరు వయసుతో నిమిత్తం లేకుండా మధుమేహంపై దృష్టి సారించాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు .మనం తీసుకొనే ఆహారంలో సమతుల పోషకాహారం లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ లోపాలు రక్తహీనతకు, మధుమేహ నిరోధక ఇన్సులిన్ ఉత్పత్తి చేసేప్యాంక్రియాస్ పరిరక్షణకు అవరోధం కలిగిస్తున్నా యన్నారు. అతి తక్కువ ఖర్చుతో విటమిన్ డి ,బి12 , ఐరన్ లతో పాటు మొత్తం 86 పరీక్షల కంప్లీట్ దయాబెటిక్ ప్రొఫైల్ ను తమ సంస్థ అందిస్తోంది అన్నారు .సమావేశంలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ వ్యాధి బారిన పడిన తర్వాత పరీక్షలు- వైద్యులు -మందులు అనే ఒక విష వలయంలో చిక్కుకుపోకుండా ముందు జాగ్రత్తల పట్ల ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించాలనే లక్ష్యంతో తమ సంస్థలు ఈ అవగాహన సదస్సులు, సభలు ,వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయి అన్నారు. ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. సభలో మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ తేజస్విని,దంత వైద్య నిపుణులు ,డాక్టర్ చల్లా చైతన్య ,ఎస్. హెచ్. ఓ .మేనేజర్ పి .నిర్మల రాణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, కార్యదర్శి కే .సతీష్, కోశాధికారి టీ.వీ .సాయిరాం, ఎన్.సాంబశివరావు, చావా శివాజీ, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు . సభానంతరం డాక్టర్ వి.బి .కాశ్యప జన్నా భట్ల మధుమేహ బాధితలను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు.

## బ్రాహ్మణ పరిషత్ తెనాలి ఆధ్వర్యంలో కార్తిక సమారాధన



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక నూకల రామకోటేశ్వరరావు కళ్యాణమండపంలో బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ శాస్త్రి శిష్యబృందం అందించిన సాహిత్యమయమైన సంగీత కచేరితో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె బుచ్చి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గరుడ స్కీమ్ పునరుద్ధరించి మరణించినవారి కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు ప్రాంతాల్లో సామూహిక ఉపనయనాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ పరిషత్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనంతో పాటుగా, నోట్ బుక్స్ అందచేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు కోట పార్థసారథి, కార్యదర్శి చింతపల్లి సాయికిరణ్, కోశాధికారి కామరాజుగడ్డ రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు కాజా శ్రీనివాస్, పోతుపుచ్చి ధనుంజయ్ రామ్, పులిపాక లక్ష్మణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కొండపి శ్రీనివాస్, పోతుపుచ్చి రామకృష్ణ, జూపూడి ప్రవీణ్, భీమరాజు సురేష్, కాకుమాను నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో
# కార్తీక వన సమారాధన

**గుంటూరు,విద్య మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో గుంటూరు ఏటి అగ్రహారంలోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పార్థసారథి జంగాలపల్లి మాట్లాడుతూ సమితి ఉద్యోగుల, ఉపాధ్యాయుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని సంస్థ యొక్క లక్ష్యాలుసాధించడానికిసభ్యులు సహకరించాలని కోరారు. అనంతరం బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి గుంటూరు జిల్లా కీలక పాత్ర పోషించాలని దానికి ఎటువంటి సహకారం కావాలన్నా బ్రాహ్మణ ప్రభుత్వ కార్పొరేషన్ సహకరిస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సమితి సభ్యులు,టి. శివన్నారాయణ, మల్లికార్జున శర్మ, ఇ.వి శ్రీనివాస్, జి.వేణుగోపాలరావు,అరుణ్ కుమార్, గౌరీనాథ్, కమల్ మోహన్, హరగోపాల్, ఏపీ ఎన్జీవో నాయకులు నరసింహమూర్తి, సీతా రమేష్ కె.రాధాకృష్ణమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖ్యాతోలిక సమాధులలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం

### 53వ డివిజన్ కార్పొరేటర్ అయిన ధూపాటి వంశీ బాబు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఖ్యాతోలిక సమాధులలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని 53వ డివిజన్ కార్పొరేటర్ అయిన ధూపాటి వంశీ బాబు పేర్కొన్నారు. సకల మృతుల స్మరణ దినము సందర్భంగా ఆదివారం సెయింట్.ఆగ్నేస్ పరిషత్ ప్రైస్ట్: ఫాదర్ ఫాదర్ పూదోట చిన్నయ్య కోరటంతో 53వ డివిజన్ కార్పొరేటర్ అయిన ధూపాటి వంశీ బాబు మార్కెట్ దగ్గర ఉన్న ఖ్యాతోలిక సమాధుల పవిత్ర స్థలంను సందర్శించి అక్కడ వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శానిటేషన్, లైట్స్ దగ్గర ఉండి చేయించడం జరిగినది. అడిగిన వెంటనే సహాయ సహకారాలు అందించినందుకు 53వ డివిజన్ కార్పొరేటర్ దూపాటి వంశీకి, శానిటేషన్ సిబ్బందికి సెయింట్.ఆగ్నేస్ పరిషత్ ప్రైస్ట్: ఫాదర్ ఫాదర్ చిన్నయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## భారత్ మహిళల వరల్డ్ కప్ విజయం కోసం ప్రత్యేక ప్రార్థనలు

**వినుకొండ మేజర్ న్యూస్:** భారత మహిళల క్రికెట్ జట్టు ప్రతిష్టాత్మకమైన ఐసీసీ వరల్డ్ కప్‌లో ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, వినుకొండ పట్టణంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు దేవాలయ పూజారులు, నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. భారత జట్టు వరల్డ్ కప్‌ను గెలవాలని స్వామివారిని వేడుకున్నారు. అదేవిధంగా, పట్టణంలోని ప్రధాన మసీదులో కూడా మత పెద్దలు, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రీడాకారిణులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.







## డయల్ యువర్ కమిషనర్

### పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారార్థం ఈ నెల 3వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో "డయల్ యువర్ కమిషనర్" (ఫోన్: 0863-2224202) కార్యక్రమం నిర్వహించ నున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.తదుపరి, మధ్యాహ్నం 1:00 గంట వరకు కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిఎంసి విభాగాధి పతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రముఖుల ఆధ్వర్యంలో వన సమారాధన..!

**పొట్టి శ్రీరాములు పార్క్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహణ**
**పాల్గొన్న న్యాయవాదులు, డాక్టర్లు, వ్యాపారస్తులు**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పొట్టి శ్రీరాములు పార్కు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం కంటెపూడి నలంద ఇంజనీరింగ్ కళాశాల ఎదురు ముప్పాళ్ల రిసార్ట్ లో కార్తిక వన సమారాధన జరిగింది.. ఉదయం కంటిపూడి భ్రమరాంబ మల్లేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిసార్ట్లో వన సమారాధన ప్రారంభించారు. పార్క్ , బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, పట్టణ ప్రముఖులు తదితరులు పార్టీలకు అతీతంగా వన సమారాధనలో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, వన సమారాధన విశిష్టత బంధాలు, బంధుత్వాలు, స్నేహితులు, చిన్ననాటి జ్ఞాపకాలు, గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు సందడే...సందడిగా గడిపారు. అనంతరం భోజనం, సాయంత్రం అల్పాహారం విందుతో 4 గంటల వరకు గడిపారు. కార్యక్రమంలో న్యాయవాది చలువాది చిన్న సత్యనారాయణ, రాజవరపు శివ నాగేశ్వరరావు, వ్యాపారి పెరుమాళ్ళ లక్ష్మీశివన్నారాయణ, బీడియర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ న్యాయవాదులు అనుమోలు జయరామ్, మద్రి వెంకట సుబ్బారెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, డాక్టర్లు సుధాకర్, మహేశ్వరరెడ్డి, అసోసియేషన్ సభ్యులు యెల్లినేడి రామారావు, గద్దె మురహరి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, త్రిపురమల్లు రవి, నరిశేటి తాండవ, గన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జే కే ఆర్ ఆధ్వర్యంలో 126వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :** జే కే ఆర్ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్ష 126 వ రోజుకు చేరింది. రాజధాని రైతులకు న్యాయం జరగాలని ఆదివారం ఎల్లమ్మ తల్లి అమ్మవారికి పూజలు చేసి రైతులకు అన్నదాన%శీ% నిర్వహించినట్లు ఏ ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కుట్రపూరితమైన ఆలోచనలతో భూసమీకరణ చట్టాన్ని తీసుకు రాబోతోందని, ఎట్టి పరిస్థితులను ఈ చట్టాన్ని అమలులోకి రానివ్వబోమని ఆంధ్రరాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మళ్లీ 40 వేల ఎకరాలు భూములు కావాలని భూసమీకరణ పేరుతో ముందుకొస్తున్నారని ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. అవసరమైతే రైతాంగం కోసం తమ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు, నిరసన దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ డెల్టా ప్రాంతానికి చెందిన వారని ఆయన హయంలో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉందన్నారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న వారు కరువు ప్రాంతమైన రాయలసీమకు చెందినవారని, వారి పరిపాలనలో రాష్ట్రం కూడా కరువు ప్రాంతంగా మారిపోబోతుందని దుయ్యబట్టారు. అభివృద్ధి పేరిట మాయ మాటలు చెబితే మళ్ళీ మళ్ళీ మోసపోవడానికి రైతులు సిద్ధంగా లేరని ఈ విషయాన్ని గమనంలో తీసుకొని ముందుగా రాజధానిని, రైతుల ప్లాట్లను అభివృద్ధి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఒక్కొక్క రైతుకు ఎకరానికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేసీయోగా ప్రకటించాలని, గతంలో భూసమీ కరణ చట్టంలో పొందుపరిచిన విధంగా 1250 గజాల స్థలం కూడా ఇచ్చి రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. రైతుల డిమాండ్ల కోసం ఎంతవరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కోటేశ్వరరావు వెల్లడించారు.

## కోటప్పకొండలో పద్మశాలీయ సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కోటప్పకొండలో పద్మశాలీయా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. కార్తీక మాసంలో భాగంగా నిర్వహించిన వన సమారాధన కార్యక్రమం భక్తిభావంతో, సాంస్కృతిక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పద్మశాలీ సముదాయ సంక్షేమం, కార్తీక మాస వన పూజా ప్రాముఖ్యతల గురించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. అయన మాట్లాడుతూ కార్తీక మాస వన సమారాధన యొక్క ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతను వివరించారు. "కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో పవిత్ర మాసంగా పరిగణించబడుతుంది. ఈ మాసంలో వన (తులసి) సమారాధన చేయడం వల్ల భక్తులకు మానసిక శాంతి, ఆరోగ్యం, సమృద్ధి ప్రాప్తిస్తాయి. మన పద్మశాలీ సముదాయం ఈ ఆచారాలను గట్టిగా పాటిస్తూ, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి. వన పూజ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది" అని ఆయన అన్నారు. ఈ సమారాధన సముదాయంలో ఐక్యతను పెంచుతూ, యువతకు మార్గదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. పద్మశాలీ సముదాయ సంక్షేమం గురించి మాట్లాడుతూ పద్మశాలీలు మన రాష్ట్రంలో ప్రధానంగా వస్త్ర పరిశ్రమలో, వ్యవసాయంలో, చిన్న తరహా వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ స్కీములు అమలు చేస్తోంది. నేను ఎమ్మెల్యేగా, మీ సమస్యలకు స్పందించి, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల్లో మెరుగుదలకు కృషి చేస్తాను. సంఘం ఇటువంటి కార్యక్రమాల ద్వారా సముదాయ ఐక్యతను బలోపేతం చేయాలి" అని సూచించారు. సముదాయ సభ్యులు ఈ అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. వన సమారాధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ కూడా జరిగాయి.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి




**తెనాలి, మేజర్ న్యూస్ :** పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్ డబ్ల్యూ ఎఫ్) కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు ఒకొక్కరికి రూ. 12 లక్షల నుండి రూ. 25 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందన్నారు. బకాయిలు చెల్లించాలని ఏడాదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పలు సమస్యలు ఉంటాయని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎన్ఎంయూ, ఈయు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ పై అవగాహన అవసరం

**డాక్టర్ అపర్ణ స్వాతి కిలాని**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** బ్రెయిన్ స్ట్రోక్ పట్ల ప్రజలకు అవగాహన ఉండాలని శ్రీనిక జనరల్ అండ్ న్యూరోకేర్ హాస్పటల్ డాక్టర్ అపర్ణ స్వాతి కిలానీ పేర్కొన్నారు. అమరావతి రోడ్డులోని శ్రీనిక జనరల్ అండ్ న్యూరో కేర్ హాస్పటల్ లో బ్రెయిన్ స్ట్రోక్ పై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 29 బ్రెయిన్ స్ట్రోక్ డే గా గుర్తించబడిందన్నారు. ప్రజలందరూ బ్రెయిన్ స్ట్రోక్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. గతంలో ప్రతి పది మందిలో ఒకరికి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని, ప్రస్తుతం నలుగురిలో ఒకరికి, జన్యుపరంగా బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. మనం తీసుకునే ఆహారంలో మార్పులు కారణంగా షుగరు, బిపి, థైరాయిడ్ వంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిలో భాగంగానే శరీరంలో మార్పులు చోటు చేసుకున రక్తం మెదడుకు సరఫరా సరిగా లేక మెదడు లో రక్తం గడ్డ కట్టడం వంటి సమస్యలతో బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారిలో బ్రెయిన్ స్ట్రోక్ సమస్యలు ఎక్కువగా చూస్తామని, ప్రస్తుతం బ్రెయిన్ స్ట్రోక్ శాతం పెరిగిందన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కళ్ళు తిరగటం, కంటి చూపులో ఒకరు ఇద్దరు గా కనిపించడం, మూతి వంకరగా పోవటం, చేతులు, కాళ్లు స్పర్శ కోల్పోవడం, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించినట్లయితే బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ మన శరీరానికి తగినంత విశ్రాంతిని ఇవ్వాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని, సమయపాలన పాటిస్తూ ఆహారం తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. రోజులో కనీసం గంటపాటు వ్యాయామం లాంటివి అలవాటు చేసుకుంటే ఆరోగ్య సమస్యలు అధిగమించవచ్చునని న్యూరాలజీ డాక్టర్ అపర్ణ స్వాతి కిలాని తెలిపారు. మా హాస్పిటల్ నందు గుండె, జనరల్ లాప్రోస్కోపీ సర్జన్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని నగర ప్రజలకు అందుబాటులో వైద్యం అందించబడనని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా న్యూరాలజీ డాక్టర్ అపర్ణ స్వాతి కిలాని తెలిపారు.

# నరసరావుపేటలో క్రికెట్ ఉత్సాహం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఐసీసీ మహిళల క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ మ్యాచ్లో భారత్ను దక్షిణాఫ్రికాపై విజయం సాధించలని మొత్తం దేశం ఆసక్తిగా ఉన్న తరుణంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు థియేటర్స్ స్క్రీన్ ఏర్పాటు చేసి మహిళలను ఉత్సాహపరిచారు. ఆదివారం ఈ కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మహిళలతో పాటు మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ని వీక్షించారు నియోజకవర్గంలో మహిళలు అసాధారణ ఉత్సాహంతో మ్యాచ్ను తిలకించారు. వారికి టీ, స్నాక్స్ వంటి అల్పాహారాన్ని అందించారు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మహిళల క్రికెట్ భారతదేశంలో కేవలం ఆట మాత్రమే కాదు, సాధికారతకు చిహ్నం. ఈ వరల్డ్ కప్ విజయం మా మహిళలకు మరింత శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. నరసరావుపేటలో మా మహాశక్తి మహిళలు, వీర మహిళలు కలిసి ఈ మ్యాచ్ను తిలకించడం ద్వారా ఐక్యతను చాటుకున్నారు అని అన్నారు..





# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చెయ్యొద్దు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా. పి.వి. రమేష్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలల ను పిపిపి పేరుతో ప్రైవేట్ పరం చేయటాన్ని వెంటనే విరమించాలని, ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డా. పి.వి. రమేష్ డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా, మార్కాపురంలో సిపిఐ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆదివారం జరిగిన సభకు ప్రముఖ వైద్యులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ డా. ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. డా. పి.వి. రమేష్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో వైద్యాన్ని వ్యాపారంగా మార్చారని, కార్పొరేట్ వైద్య వ్యయం ప్రజల్ని అప్పుల పాలు చేస్తుందని వివరించారు. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలని ప్రైవేట్ పరం చేస్తే ధనస్వామ్యంగా మారుతుందన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా జీవించే హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తిస్తే కూటమి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలను ప్రైవేట్ పరం చేసి జీవించే హక్కును హరిస్తుందన్నారు. 3 లక్షల 29 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలపై, ఆసుపత్రులపై 4 వేల కోట్లు వెచ్చించలేరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 33 శాతం బాల, బాలికలు పౌష్టిక ఆహార లోపంతో అనారోగ్య పాలవుతున్నారని పేర్కొన్నారు. 10 మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తే 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు చేకూరుతాయని, రిజర్వేషన్లు అమలు ద్వారా సామాజిక న్యాయం వికసిస్తుందన్నారు. నేడు సగటున ఒక్కొక్క ప్రైవేట్ మెడికల్ కాలేజీ ప్రతి ఏడాది 100 నుండి 150 కోట్ల రూపాయల లాభాలు గడిస్తున్నాయని, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసి, కార్పొరేట్ శక్తులకు అందిస్తే ఏడాదికి 1500 కోట్ల లబ్ది చేకూరుతుందన్నారు. పిపిపి అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడమే అన్నారు. జాతీయ రహదారి పక్కన 56 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణ దశలో ఉన్న మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ డా. పి.వి. రమేష్ నేతృత్వంలో కమిటీ బృందం పరిశీలించింది. 80 శాతం గర్ల్స్ హాస్టల్ నిర్మాణమైందని, 60 శాతం బాయ్స్ హాస్టల్ నిర్మాణమైందని, 50 శాతం మెడికల్ కాలేజీ నిర్మాణం జరిగిందని, 20 శాతం అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణమైందని ఈ ప్రతినిధి బృందం భావించింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలల కన్వీనర్ డా. ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ప్రపంచంలో అనేక దేశాలలో అమల్లో ఉన్న విధంగా విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగితేనే పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం 107, 108, జీవోల ద్వారా ప్రభుత్వ మెడికల్ సీట్లను అమ్ముకునే విధానం ప్రవేశ పెడితే నేటి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిసిగ్గుగా అమ్ముకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గత 16 నెలలుగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను, విలువైన భూమలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని, ఈ ప్రక్రియలో భాగంగానే 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు చెందిన 600 ఎకరాలను నిర్మాణంలో ఉన్న భవనాలను కార్పొరేట్ వైద్య సంస్థలకు కారు చౌకగా కట్ట బెడుతుందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి. కృష్ణయ్య మాట్లాడుతూ 590 జీవో ద్వారా 66 సంవత్సరాల పాటు వైద్య వ్యాపారంలో లాభాలను గడించడానికి అవకాశం కల్పిస్తుందని తక్షణమే 590 జీవోను రద్దు చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దళిత ఉద్యమ నేత కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ రాజ్యాంగ వ్యతిరేక శక్తులు నేడు పాలకులుగా మారి, ప్రభుత్వ వనరులను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సమాజ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల కో కన్వీనర్ డా. వసుంధర కుర్ర, హైకోర్టు న్యాయవాది శ్రీమతి శ్రీదేవి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. తవ్వ సురేష్, సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య, సిపిఎం జిల్లా నాయకులు సోమయ్య, దళిత, బిసి సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## దాడిలో గాయపడ్డ యువకునికి అండగా మాస్

### రూ.55 వేలు ఆర్థికసాయం అందజేసిన సుద్దపల్లి నాగరాజు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ దాడిలో గాయపడ్డ జాయ్ బాబుకి న్యాయం జరిగేంతవరకు మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం అండగా ఉంటుందని మాస్ వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ సెంటర్ లోని మాస్ కార్యాలయంలో బాధితుడు దేవిశెట్టి జాయ్ బాబుకు రూ.55 వేలు ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సుద్దపల్లి నాగరాజు మాట్లాడుతూ అత్యంత దారుణంగా దాడి చేసిన కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆర్థికసాయానికి సహకరించిన మిత్రులు అక్బర్, సాయి గోపి, కూచిపూడి మోహన్ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ జాయ్ బాబుకు అండగా నిలబడాలని చెప్పారు. మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూచిపూడి మోహన్ మాదిగ మాట్లాడుతూ పాశవికంగా దాడి చేసి కన్ను పోతే పోలీసులు సెక్షన్ 324 నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నారు. చేయని పక్షాన మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం తరపున కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొలకలూరి కిరణ్ కుమార్, మాస్ ప్రోగ్రాం కన్వీనర్ కోట్ల దిలీప్, మాస్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం భూషణం, మాస్ జిల్లా అధ్యక్షులు లింగాల రమేష్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు రావూరి సతీష్, చావలి ఆనంద్, తాతపూడి శ్రీధర్ పాల్గొన్నారు.

## గుడిపూడి లో వన సమాధాన



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గుడిపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులను కార్యకర్తలను పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహామండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ ఇ సి కమిటీ సభ్యులు పక్కాల సూరిబాబు, అబ్బురు వీరాంజనేయులు, కొర్లకుంట వెంకటేశ్వర్లు, శివ శంకర్, యానాది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా వన సమారాధన



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన కార్తీక వన సమారాధన మహోత్సవం పేరేచర్ల మెయిన్ రోడ్డు ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కనగల గ్రౌండ్ నందు గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర శాలివాహన కార్పొరేషన్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పద్మ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ల బసవేశ్వర రావు ఉమ్మడి గుంటూరు జిల్లా కుమ్మర శాలివాన సంక్షేమ సంఘం నాయకులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కుల సంఘాలు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో సంఘీలకు ఏ సమస్య వచ్చినా ముందుండి రాడుతామని సమస్యను మా దృష్టికి తీసుకువచ్చినట్టయితే తక్షణమే సమస్యను పరిష్కరించడంలో మా వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో కుమ్మర శాలివాహన అభివృద్ధి కొరకై పని చేస్తామని హామీ ఇచ్చారు. సంఘీయులంతా ఐకమత్యంతో ఉండాలని రాజకీయంగా ఎదగాలని కోరారు రాష్ట్ర కార్పొరేషన్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ శాలివాహనుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కమ్యూనిటీ హాల్ కొరకై పోరాడాలని అందుకు రాష్ట్ర కమిటీ ముందుండి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వర రావు మాట్లాడుతూ కుమ్మర శాలివాహనులు రాయితీల కోసం కాకుండా రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పనిచేసిన జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు పట్టణ మహిళా కమిటీ సభ్యులు అన్ని మండలాల అధ్యక్షులు యువజన కమిటీ సభ్యులు నియోజకవర్గ అధ్యక్షులు ఈ కార్యక్రమం కొరకు ఎంతో కృషి చేశారు వీరందరికీ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ.

## మహిళా క్రికెట్ ప్రపంచ కప్ మనదే



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** మహిళల ప్రపంచ క్రికెట్ కప్ ఇండియాదే అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు అన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని చల్ల వారిపాలెం టెంపుల్ ట్రీ అపార్ట్మెంట్ నందు భారత మహిళా క్రికెట్ టీం ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఎల్ ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయించి అభిమానుల మధ్య మ్యాచ్ ను తిలకించారు. భారత మహిళా టీం కి రామాంజనేయులు దంపతులు ఆల్ ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాసు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మాచవరం గ్రామం మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహ్మద్ జానీ తల్లి జాన్ బి (65) అనారోగ్యంతో మరణించగా వారి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి , మొర్జంపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మూల గుండ్ల రవీందర్ రెడ్డి తండ్రి మూల గుండ్ల కృష్ణారెడ్డి అనారోగ్యంతో మరణించ గా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట జడ్పిటిసి జె శివ యాదవ్, ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మీరెడ్డి, మాజీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల యూత్ అధ్యక్షులు ముండ్లపాటి చిన్న ఆంజనేయులు, మాచవరం సర్పంచ్ రాగిడి నరేష్, మొర్జంపాడు వైసిపి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గారపాటి సింగరయ్య, వైసీపీ మండల కమిటీ ఉపాధ్యక్షులు సిద్ధారెడ్డి పుల్లారెడ్డి, వేమవరం సర్పంచ్ 3 పెరుగు రోసయ్య, వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఈ నెల 5 న సాలూరి రాజేశ్వరరావు జయంతి




**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు జయంతి మహోత్సవం సందర్భంగా ఈనెల 5 న స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రావిపాటి వీరనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక నాజరుపేట లోని వివేక స్కూలులో సాలూరి రాజేశ్వరరావు జయంతి మహోత్సవ, సినీ సంగీత విభావరి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. డాక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసురావు సారథ్యంలో వర్ధమాన యువ గాయని మణులు సాహితీ చాగంటి, శ్రీ సౌమ్యలచే సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వర్ధమాన యువ సిని గాయని సాహితీ చాగంటికి ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు అవార్డు, గాన కోకిల బిరుదు ప్రధానం చేయనున్నట్లు చెప్పారు. గాయనీ గాయకులు, కళాభిమానులు కళాకారులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీరనారాయణ కోరారు. కార్యక్రమంలో తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యదర్శి బొల్లి ముంత కృష్ణ, ఐజేయూ సభ్యులు ఓతుకోలు మార్కండేయులు, సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి.సుధాకర్, బెల్లంకొండ వెంకట్, ఈపూరి ప్రేమ్ కుమార్, ఎం.వి రఘునాథరావు, సిహెచ్ శ్రీదేవి, కన్నెగంటి మౌనిక, ఎం.బద్రీనాథ్, ఎస్.డి. రిహాన్, మాణిక్యాలరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అభివృద్ధి మాస్ సమావేశం నిర్వహణ



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** చేబ్రోలుమండలంలోని చీలిపాలెంలో ఆదివారం మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం మాస్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులుగా వేజెండ్ల సుధాకర్, చేబ్రోలు మండల అధ్యక్షులుగా కొక్కిలిగడ్డ సురేష్, పొన్నూరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పందిటి బాపయ్య లను నియమించడం జరిగిందని మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి నాగరాజు తెలిపారు. సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ సంఘం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మరియు మాదిగ జాతి మీరు పేద విద్యార్థుల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. మాదిగ జాతిలో నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం సంఘం ద్వారా మరింత విస్తృతంగా సేవలందించే దానిలో భాగంగా ఈరోజు చేబ్రోలు మండలంలో సంఘ సభ్యులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యముగా సొసైటీ నిధుల తో నిరుపేద కుటుంబంలో ఉన్న మాదిగ పిల్లల విద్యాభివృద్ధికి సహకారం చేయటం జరుగుతుందని వివరించారు. జాతి సమిష్టిగా సహకార అందించడంతో సంఘ అవసరత ఉన్న ప్రతి చోటకు వెళ్లి మా సభ్యులు పనిచేయుట ద్వారా ఉన్నతికి తొడ్పాటు ఇచ్చే విధంగా సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో టీడీపీని బలోపేతం చేయండి

- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని సూచన
- టీడీపీ 9వ వార్డు అధ్యక్షునిగా నరసింహను ప్రకటించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో టీడీపీ తొమ్మిదో వార్డు అధ్యక్షునిగా చిన్నంశెట్టి నరసింహనాయుడు ను ఎమ్మెల్యే నసీర్ ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో చేపట్టినట్లు తెలిపారు. వీటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి స్థానిక నాయకులు వారధిగా నిలవాలని చెప్పారు. వార్డుల్లో ఏ ప్రాంతంలో ఏ సమస్య వచ్చినా ప్రజల కంటే ముందుగా నాయకులే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పింది చెప్పినట్లుగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత పదేళ్లుగా ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదిగిన అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలను చేపట్టామని వెల్లడించారు. ఇవన్నీ ప్రతి గడపకూ చేరేలా పార్టీ కేడర్ పని చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లవుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, తలారి సాయిరామ్, రియాజ్, బట్ట రాజా, జెస్వంత్, శ్రీను నాయక్, పగడాల గోపి, దాసరి చంద్రకాంత్, తాడిబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠపురంలో సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వైకుంటపురం లో ఆదివారం కార్తీక మాసం ను పురస్కరించు కొని సామూహిక శ్రీ రమా సహిత శ్రీ సత్య దేవా వ్రత మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వి అనుపమ తెలిపారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో ప్రతి ఆదివారం ఈ వ్రత మహోత్సవాన్ని నిర్వహించే ఆనవాయితీ వస్తుందని తెలిపారు. సామూహిక వ్రత మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో. ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహన అధికారి అనుపమ మాట్లాడుతూ ఈ వ్రతం మహోత్సవంలో 175 మంది దంపతులు పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. సామూహిక వ్రత మహోత్సవంలో పాల్గొనగలచిన వారు వెయ్యి రూపాయలు చెల్లించి తమ పేర్లు గోత్ర నామములు నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు ఆఫీసు సిబ్బంది ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలు : కలెక్టర్

**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** ఈ నెల 3వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల కోరారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి **Meekosam.ap.gov.in** (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 3వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని ఈనెల 3వ తేదీన సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరే ట్లోని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించ డం జరుగుతుందని, కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరా లతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీ దారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకు రావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదా రులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెం ట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాల న్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన - పెమ్మసాని, ధూళిపాళ్ళ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం యువజన నగర్ లూథర్ గిరి ఏరియాలో 52 లక్షలు CSR నిధులుతో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి కమ్యూనిటీ హాల్ కు ఆదివారం కేంద్రమంత్రి డ్రాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతులు మీదగా శంకుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సహాయ సహకారంతో విదేశాలలో వున్న తెలుగువారు జనులతోటి అనిల్ యర్ర రెడ్డి గారి కంపెనీ నుండి 52 లక్షలు నిధులు (CNR) తో ఈ ప్రాంత దశబ్దాల కాలం నాటి కళ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు ఈ రోజు శంకుస్థాపన చేయటం జరిగింది అన్నారు. అభివృద్ధి అంటేనే తెలుగుదేశం పార్టీ గుర్తుకు వస్తుందని ఈరోజు ఎన్నో ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఈ ఏరియాలో గోడ కూలి చనిపోయిన ఇద్దరు చిన్నారులకు ముఖ్యమంత్రి



సహాయ నిధి నుంచి 2 లక్షలు ఎక్స్ గ్రేషియా మరియు తల్లికి వదనం ద్వారా 325 మంది పిల్లలుల తల్లులకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున ఏకౌంటూ లో డబ్బులు పడినాయని చెప్పినారు. కూటమి ప్రభుత్వ అధికారులు వచ్చిన తర్వాత ఈ గ్రామంలో 1.50 కోటి రూపాయలుతో అభివృద్ధి కార్యక్రమాలు చేసాము అని మరో 3.50 కోట్లుతో అదిగాక నుండి వెనిగండ్ల పోయే రోడ్డు వేస్తున్నామని తెలిపారు. ఈ ఏరియాలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



గారి కమ్యూనిటీ హాలుకు సహాయ సహకార అందించిన కేంద్ర మంత్రి పెమ్మసాని కి ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేదవారికి పనులు లేకుండా చాలా ఇబ్బంది పడ్డారని ఈ కూటమి ప్రభుత్వం వచ్చినాక అందరికీ అనేక పనులు ఉంటున్నాయని చదువుకున్న పిల్లలు విదేశాల్లో ఉద్యోగం కోసం వెళ్లకుండా ఈ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు తీసుకొని వచ్చి వారికీ ఉద్యోగం కల్పించాలి అనే ఉద్దేశంతో అనేక కంపెనీలతో ఒప్పందాలు కుదిరించుకున్నాయని తెలిపారు. కుటుంబ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత గుంటూరు జనరల్ హాస్పిటల్ ఇప్పటికీ 84 కోట్లతో ఆధునికరణ అభివృద్ధి చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మీద నా మీద ఉన్న నమ్మకంతో విదేశాల్లో స్థిరపడి అనేక కంపెనీలు ఉన్న తెలుగు వారు శ్రీ జనులతోటి అనిల్ యర్ర రెడ్డి గారి కంపెనీ (CNR)నుండి కొన్ని నిధులు ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధి చేయాలని ప్రోత్సహించిన యర్ర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వారి ఆర్థిక సహకారాలు




**వినుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట రోడ్ లోని ఇవాళంజికల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణానికి రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు ఆర్థికంగా తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా రోటరీ క్లబ్ కార్యవర్గం నిర్మాణాల ప్రదేశాన్ని సందర్శించి పనుల యొక్క ప్రగతిని సమీక్షించింది. ఒక నెలలోపు పనులు పూర్తి చేసి భక్తుల వినియోగం లోకి తేవాలని సంకల్పించినట్లు చర్చి బాధ్యులుదచాట్ల రామయ్య రోటరీ బృందానికి తెలియజేస్తూ, నిర్మాణ వ్యయంలో పాలుపంచుకుంటున్న రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన దాతలు మాజీ రోటరీ అధ్యక్షులు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి, క్లబ్ రోటరీ ఫౌండేషన్ డైరెక్టర్ మస్తాన్ కాగా మరియు ఇతర సభ్యులు కొంతమంది సహకారం అందించారు. ఈ కార్యక్రమాలలో రోటరీ అధ్యక్షులు యేరువ వెంకట నారాయణ, కార్యదర్శి బాజీ, రోటరీ జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కోటేశ్వర రావు, క్లబ్ సర్వీసెస్ డైరెక్టర్ నాగేంద్రుడు మాష్టారు, క్లబ్ యూత్ సర్వీసెస్ డైరెక్టర్ గుత్తా గురునాథం, మాజీ కోశాధికారి నాయబ్ రసూల్, క్లబ్ సభ్యులు దావులూరి శ్రీనివాసరావు, గుమ్మా అంజిరెడ్డి చర్చి పెద్దలు పాల్గొన్నారు.

## లండన్ చేరుకున్న మంత్రి
### కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం



**అమరావతి మేజర్ న్యూస్ :** నవంబర్ 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు యునైటెడ్ కింగ్డమ్ లో జరుగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (WTM) – 2025 లో పాల్గొనేందుకు లండన్ కు చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక హీత్రో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం లభించింది. లండన్ లోని ఎన్ఆర్ఐ జన సైనికులు జనసేన జెండాలతో స్వాగతం పలికారు. అనంతరం వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శన – 2025 కు సంబంధించిన ప్రోగ్రాం షెడ్యూల్ ను టూరిజం కన్సల్టెంట్లు వివరించారు. లండన్ కాలమానం ప్రకారం సాయంత్రం వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శన – 2025 వేదికను, అక్కడ ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్ ను మంత్రి దుర్గేష్ పరిశీలించి పలు సూచనలు చేయనున్నారు.

# అవినీతిపై పోరాటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** మన సమాజ అభివృద్ధికి అవినీతి అవరోధంగా ఉందని దాన్ని పారదోలాల్సిన అవసరం ఉందని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ అన్నారు.. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025 లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున అవినీతికి వ్యతిరేకంగా విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ ను చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబర్ రెండో తారీకు వరకు దీనిపై ప్రజల్లో దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తారన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి లలో కూడా సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి అడ్డుగోడగా ఉన్న అవినీతిని పారదోలాల్సి ఉందన్నారు. అవినీతి అనేది రెండువైపులా అంటే ఇచ్చే వారు పుచ్చుకునే వారిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏదైనా అవినీతిపై మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే 1064 కు కాల్ చేయవచ్చాన్నారు. దీనిపై వెంటనే అవినీతి నిరోధక శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.. అవినీతిపై పోరాటంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మనకి చాలా సపోర్టు ఉందని తెలిపారు.. ఉదయమే సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ బెంజ్ సర్కిల్ బందరు రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కు చేరుకుంది. సైకిల్ ర్యాలీలో ఎసిబి డైరెక్టర్ శ్రీమతి ఆర్. జయ లక్ష్మి, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ ఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీలు మహేందర్, దిలీప్ కిరణ్, ఏసీబీ అధికారులు, యువత పాల్గొన్నారు.



# పేదల పాలిట కల్పతరువు.. సీఎం రిలీఫ్ ఫండ్ : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

## పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### CMRF కింద 50 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 42 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన మంత్రి

**బనగానపల్లె మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF).. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు రూ.42,01,708/- విలువైన చెక్కులు మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. అనారోగ్యం కారణంగా నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగక్షేమాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా కోటి దీపోత్సవం కార్యక్రమం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** గంగా పార్వ తీ సమేత నాగేశ్వర స్వామి ఆలయం నందు ఆదివారం రాత్రి కోటి దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా... ప్రతి ఏడాది నిర్వహించే కార్య క్రమంలో భాగంగా వందలాది మంది భక్తులు పాల్గొని దీపోత్సవ కార్యక్రమ ంలో పాల్గొన్నారు.. ఆలయ ప్రాంగణం దీపోత్సవ కార్యక్రమంతో కలకలలాడి ంది. శివనామ స్మరణం చేస్తూ ఓం స్వస్తిక్ శివలింగాకారం నెలవంక వంటి స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన రూపాల్లో ముగ్గులు వేసి వివిధ రకాల పూలతో అలంకరించి రంగవల్లులు వేసి దీపాలను ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు నాగేశ్వరావు యుగంధర్ శర్మ, మాస ప్రాముఖ్యతను తెలిపే కథను ఉపవాస దీపోత్సవ ఫలితాలను భక్తులకు వివరించారు. ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన దీపాలను ఏకకాలంలో మహిళలు స్వయంగా దీపాలను వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తు లుమహిళలు పాల్గొనగా భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను పంపిణీ చేశారు.

# ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహంచిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.




# పి.జి.ఆర్.ఎస్ వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1100

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లోనే కాకుండా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లోనూ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# వైయస్ జగన్ మోంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

- ❖వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పత్రికా ప్రకటన
- ❖ఈనెల 4న మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- ❖శ్రీ వైయస్ జగన్ మోంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- ❖దెబ్బతిన్న పంటలను పరిశీలించనున్న శ్రీ వైయస్ జగన్.. రైతులను పరామర్శించనున్న మాజీ సీఎం..
- ❖వైయస్సార్ సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం వెల్లడి

**గుంటూరు మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఈనెల 4న మంగళవారం మోంథా తుపాను బాధిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. కృష్ణా జిల్లాలోని పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. తుపాను కారణంగా తీవ్రంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన అన్నదాతలకు సంఘీభావంగా ఈ పర్యటన చేస్తున్నారు. పెడన, మచిలీపట్నంలో రైతులను ఆయన పరామర్శిస్తారు. దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తారు. శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన వివరాలను కృష్ణా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం వెల్లడించారు. ఇటీవల మోంథా తుపాను కారణంగా భారీ వర్షాలు, గాలులకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున పంటలకు నష్టం వాటిల్లింది. పంట నష్టం కారణంగా రైతులు కుదేలైపోయారు. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పాటు గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన, రైతుకు అండగా నిలిచిన అనేక కార్యక్రమాలు, పథకాలను రద్దు చేశారు. ముఖ్యంగా ఉచిత పంటల బీమాను రద్దు చేసి రైతులకు తీవ్రమైన నష్టాలను చేకూర్చారు. ఏ సీజన్ లో నష్టం జరిగితే అదే సీజన్ లో ఆదుకునే విధానానికి స్వస్తి పలికారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గడచిన 18 నెలల్లో 16 సార్లు అల్పపీడనాలు, వాయుగుండాలు, తుపాన్ల రూపంలో రైతులు ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని పంటలు నష్టపోయినప్పటికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందలేదు. దాదాపు రూ.600 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీని పెండింగ్ లో పెట్టారు. ఆర్బీకేలను, ఈ-క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేశారు. ఇవన్నీ కూడా రైతులకు పెనుశాపంగా మారిన నేపథ్యంలో తాజాగా వచ్చిన మోంథా తుపాను కూడా రైతుల నడ్డి విరిచింది. మరోవైపు ప్రభుత్వం నుంచి రైతులను ఆదుకునేందుకు స్పష్టమైన ప్రకటన గానీ, కార్యాచరణ గానీ వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా, సంఘీభావంగా శ్రీ వైయస్ జగన్ పర్యటించనున్నారు. రైతుల తరఫున వారి గొంతును గట్టిగా వినిపించనున్నారు. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి తద్వారా రైతులకు మేలు జరగాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్టు పేర్ని నాని, తలశిల రఘురాం వెల్లడించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116